# గోధూళి

## వాడ్రేవు చినవీరభద్రుడు

సుదీర్ఘమయిన తన నైష్ఠిక జీవితంలో మొదటిసారిగా చయనులు తడబాటు పడ్డాడు. దైనందిన కార్యకలాపాలు ముందు వెనక లయ్యాయి. ఉదయం నిద్ర లేచేటప్పటికే బారెడు పొద్దెక్కింది. తొలి సూర్య కాంతిని గాయత్రితో ఆహ్వానించే దినచర్యకు ఇది అపశ్రుతి. కిటికీలోంచి తాకిన ఎండకి కళ్ళు చిమచిమలాడుతుంటే ఆయనకి చెప్పలేని దిగులు పుట్టింది.

ఏదో తప్పిపోయిందనీ దాన్ని ఇక వెనక్కి తీసుకోలేననీ అనుకొన్నాడు. మంచం మీద అట్లానే నిరుత్సాహంగా కూచొని ఉండగా "ఏం అన్నయ్యా అలా ఉన్నావు? ఒంట్లో ఏమన్నా నలతగా ఉందా?" అంటూ వచ్చాడు రామచంద్రశాస్త్రి.

అతను తన రాజకీయాల్లోకి, వ్యవహారాల్లోకి పోయే వేళ. అయినా, వీలు చేసుకుని పలకరించాడు, కొంత ఆత్మీయంగా, కొంత ఆశ్చర్యంతో, "ఏమీలేదురా" అన బోయాడు గాని చయనులుకి నిజంగానే ఏదో నలత అన్నట్టుగా తోచింది. కాని, ఇదివరకెన్నడూ ఎరిగి వుండనిది.

అలాగని కొత్తగా వచ్చిందీ కాదు, ఎక్కడో లోపల ఉన్నదే బయట పడుతున్నది "పర్వా లేదు, ఏదో కొద్ది తేడా సర్దుకుంటుంది" అంటూ మంచం మీంచిలేచి శాస్త్రి వెనకే బయటకి నడిచాడు.

అనుష్ఠానాలు అయ్యాయి, సంధ్యావందనంలో మంత్రం తడబడింది, పెదవులు అదిరాయి, "భగవంతుడా, తండ్రీ, నన్నుక్షమించు, నేనేమిటో నాకు అర్థం కావడం లేదు" అనుకున్నాడు. బాలసూర్యుడు ఉగ్ర సూర్యుడవుతున్నాడు "సూర్యనారాయణమూర్తీ దహించు, నిలువునా దహించు..." ఇంకా ఏమి కోరుకోవాలో తెలియలేదు "ఈ దినాన్ని వృథా కానివ్వకు తండ్రీ" అనుకొన్నాడు, నేలపైని వారి సాష్టాంగ నమస్కారాలు చేసాడు, చెంపలు వాయించు కున్నాడు.

"మీకు పువ్వులూ, పూజా సామగ్రీ గదిలో పెట్టాను..." తలుపు వారనుంచి మరదలు. ఎన్నేళ్ళుగా అలవాటయిన సన్నివేశం. ఆమె ఆయన్ని ఉద్దేశిస్తున్నట్లుగా చెప్పరు. ఆయన ఆమె వంక కన్నెత్తయినా చూడడు, కాని ఇవాళ ఆయన నమస్కారాలు ఆపి నిల్చుని ఆమెని చూసాడు. ఎర్ర అంచు నీలం పట్టుచీర మడిగా చుట్టుకుంది, చెదిరిన కుంకుమ, జుత్తుముడి వేసివుంది. మొహంలో నడివయసు ఆక్రమిస్తున్న ఛాయలు, ఎంత చాకిరీ అని ఆయనకి ఆమెపట్ల దిగులు కలిగింది. "అలాగేనమ్మా, అయినా యీ పూటకి పూజ చేయ్యగలననుకోను..." ఆ మాటలు అంటూండగానే ఆయన్ని నిస్సత్తువ ఆవహించింది. ఆమె విస్మితనేత్రాల్తో ఒక్కక్షణం ఆగి, ఆపైని నెమ్మదిగా వంట గది వేపు వెళ్ళిపోయింది.

చయనులు మరి కాసేపు అలానే ఆ లేత ఎండలో నిల్చున్నాడు. ఏనాడూ సూర్య మండలాన్ని తప్ప ఆ సమయంలో మరో వంక చూసిన జ్ఞాపకాల్లేవు. ఇవాళ, ఆ లేత కాంతిలో మిలమిల మెరుస్తున్న వెడల్పయిన అరటి ఆకులు, ?దెలు, నిండుగా పూసిన నిత్యమల్లిపూలు, సూర్యకాంత పుష్పాలు, బరువుగా తళతళలాడే ఇంటి కప్పుల పెంకులు, ఇళ్ళ మధ్యనుండి మందంగా పైకిలేచే పొగ, పాత మట్టి ప్రహరీ గోడల్ని అంటి ఎండు తూన్న పిడకలు, ఎక్కడో మేతలకు బయలు దేరిన ఆవులు, ధూప దీపాలవేళ ఆయనకు వంట ఇంటి ఘుమఘుమలు తాకు తున్నాయి. నూతి దగ్గరకు వెళ్ళి నీళ్ళు తోడు కోబోయాడు, కాని బావిలో పగిలిన వజ్ర ఫలకంలాగా మెరుస్తున్న నీటి అంచు, దానిపైని వలయాలు వలయాలుగా రంగుల కిరణాలు, పైని వేప కొమ్మల్లో రామ చిలకలు గోల చేస్తున్నాయి, ఆ దృశ్యం ఆయనకు మరో దృశ్యాన్ని తలపుకు తెస్తోంది. రెండు రోజుల క్రితం కాశీలో గంగా తీరంలో తటస్థించిన అనుభవం, ఇప్పుడు ఆ దృశ్యం ఒక జ్ఞాపకంలా రాలేదు, మృదువుగా పీడిస్తున్న మనోజ్ఞమయిన ఊహలా ఉంది.

ప్రపంచ సంస్కృత మహాసభలకు అర్హతని బట్టీ, ప్రజ్ఞని బట్టీ చయనులు కూడా ఒక ప్రతినిధిగా వారణాసి వెళ్ళాడు. దూర ప్రయాణం ఎన్నడూ చేసి ఎరగడు, సంస్కృతమూ, తెలుగూ తప్ప మరొక భాష రాదు, బయటి ప్రపంచపు వ్యవహారాలు తెలియవు, స్వభావరీత్యా పరిశుద్ధమయిన, కఠోరమయిన ఆచారాలు, కాని వెళ్ళడం తప్పింది కాదు. ఒకటి కాశీయాత్ర అన్న ఉద్దేశ్యం కొద్దీ, రెండోది — ఆ సభల గురించీ, దాంట్లో ఆయన ప్రాతినిధ్యం గురించి అట్టే తెలియక పోయినా, అదేదో వంశానికీ, దేశానికీ ప్రతిష్ట తెచ్చే విషయమని శాస్త్రి అనుకోవడం చేత, అతను అన్ని ఏర్పాట్లూ చేసి ఒక మనిషిని కూడా తోడిచ్చి పంపాడు. ఢిల్లీలో ఉన్న తన మిత్రులకి ఉత్తరాలు రాసి ఆ రెండు రోజులూ ఆయన్ని కనిపెట్టుకో వలసిందన్నాడు.

సంస్కృత మహాసభలు తీరా చర్చలకూ, వాదాలకూ వచ్చేటప్పటికి వేదాంత మహాసభలు అయ్యాయి. విశ్వవిద్యాలయాల నుంచి వచ్చిన యువక వర్గమంతా సంస్కృతభాషని మృతం కానివ్వకుండా చూడాలంటే భాషలోనూ, వ్యాకరణంలోనూ విప్లవాత్మక మైన మార్పులు రావాలని వాదించారు. అత్యాధునికమయిన సమకాలీన జీవితానికి ఒదగాలంటే సంస్కృతం ప్రజల మధ్యకి రావాలని వాదించారు. కొత్త కవిత్వాన్నీ, సాంకేతికమయిన వ్యాసాల్నీ తీసుకొచ్చారు. కాని పాతతరం పండితులు, కవులు కుర్రకారుని హర్షించలేకపోయారు. చయనులుకి ఇదంతా ఏమీ అర్థంకాలేదు. ఆయనకి కుర్రవాళ్ళు చెప్తున్న కొత్త ప్రపంచం గురించి ఏమీ తెలియదు. కాని, సంస్కృతంలో ఒక నవీన వేదాంతాన్ని ప్రతిపాదించే శక్తుల్ని వాళ్ళలో చూసాడు. వాళ్ళవైపు నిలబడాలనుకొన్నాడు, కాని, అది ఎలాగో, వాళ్ళని సమర్థించే విధానం ఎలాగో ఆయనకి తెలియలేదు. అత్యాధునిక జీవితం అంటే ఏమిటో ఆయన వూహించ లేక పోయాడు. తుఫాను లాగా ప్రపంచాన్ని కమ్ముకున్న మార్పు అని వాళ్ళు దేన్ని చెప్తున్నారో ఆయనకి తెలియ లేదు. కాని అదంతా నిజమేననీ, హర్షించదగ్గదే అని లోపల్లోపల అనుకోకుండా ఉండలేక పోయాడు.

ఇక్కడే ఒక ఆసక్తికరమయిన సంఘటన జరిగింది. ఆయన మర్నాడు ఉదయం, ఇంకా ప్రత్యూషరేకలు విచ్చుకోక ముందే, ఒక్కడూ వసతి దాటి ఇష్టదేవతా ప్రార్థనలు చేసికొంటూ గంగవైపు నడుస్తున్నాడు.

సందుల్లో చాయ్‌దుకాణాలు తెరుస్తున్న హడావిడి, ఇంకా నిద్రమత్తు వదలని ముద్దముద్ద మాటలు, మధ్యలో మూలుగుతున్న కుక్కలు... వీటిని దాటుకొంటూ ఆయన ఎదురుగా వస్తున్న మనిషిని తప్పుకొని దాటిపోబోయాడు, కాని ఆ వచ్చే మనిషి ఆక్షణంలో
ఏమని పిలిచి ఆపాలో తెలియక ఆపకపోతే ఎక్కడ ముందుకు పోతాడో అన్న ఆతృతలో చెయ్యి పట్టుకు లాగింది. ఏదో ప్రశాంతమయిన కల చెదిరినట్టు వయనులు కంగారుపడి, తన చెయ్యిపట్టుకు లాగిన మనిషిని అయోమయంగా చూసి, ఆ మనిషి స్త్రీ అనీ, అదిన్నీ విదేశీయురాలనీ స్ఫురించగానే అవాక్కయిపోయాడు. కాని కళ్ళలో మాత్రం కరడు గట్టిన ఆచారాల కాఠిన్యం పదునెక్కి — ఆ చూపు ఆమెకి చురుక్కుమంది. ఆమె చేతులు జోడించి ''ఎక్స్క్యూజ్ మీ'' అంది. ఆయన సహించి, ఏమిటన్నట్టు చూసాడు. ఆమెకి ఏమి చెప్పాలో తెలియలేదు. అసలు తాను ఎందుకాపిందో కూడా చెప్పగలిగేట్టు లేదు. ముందురోజు సభలో తనని ఆకర్షించిన ఆయన జీనియస్, ఈ ఉదయాన్నే ఆయన్ని అనుకోకుండా చూసినప్పుడు కలిగిన ఉద్వేగం, ఆమెని కంగారుపెట్టాయి. అనాలోచితంగా చేసిన పని, కాని ఆ ఉద్వేగాలు మాత్రం ఇంకా శాంతించలేదు. చేతుల్తో సంజ్ఞగా 'గంగకేనా?' అనడిగింది. ఆయన కోపగించుకోబోయాడు, సాధ్యం కాలేదు, అవునన్నట్టుగా తలాడించి చరచరా వెళ్ళిపోయాడు.

సనాతనమైన గంగా తీరం, పంకిలప్రపంచంలో మనుష్యధూళిమధ్య నడుస్తూ కూడా దుమ్ము అంటని ఏ లోకాతీతురాలి పవిత్రచరణాలో అన్నట్టు మిలమిల్లాడుతున్నాయి గంగనీళ్ళు. దూరంగా పడవల్లో దీపాలు ఆర్పుతున్నారు, సరుకు నింపుతున్నారు. ఆయన తన పూర్వీకుల్ని స్మరించుకొన్నాడు. హరిశ్చంద్రుడి సత్యవ్రతగాథ అప్రయత్నంగా జ్ఞాపకం వచ్చింది. శరాల్తో వంతెన కడుతున్న దేవవ్రతుణ్ణి శంతనుడికి అప్పగిస్తున్న గంగామాత, ఒడ్డున సన్యాసులు, పండాలు, యాత్రీకులు మూగుతున్నారు. ఆయన ప్రాచీన మంత్రగీతాలు మననం చేసుకుంటూ నదిలో మునిగాడు. ప్రవాహం తనమీంచి, తనలోంచి ప్రవహించి పునీతం చేసిందనుకున్నాడు. రాత్రి తాలూకు మాలిన్యం తుడుచుకుపొయ్యేదాకా స్నానం చేసాడు. రాత్రి ఎంత పాపపూరితం! దినం ఎంత కాంతిమంతం! ఆయన దోసిలిపట్టి అర్ఘ్యమిస్తోంటే — ఎదురుగా మెట్లమీద రావి ఆకుల



రెపరెపల కింద తనవే చూస్తోన్న ఆ స్త్రీ, ఈసారి ఆమె కళ్ళు విదేశీయంగా లేవు. విచిత్రమయిన ఆమె శరీర ఛాయలో, ఆ రాగిరంగు జుత్తులో, ఆ నీలపు కనుపాపల్లో — ఆయనకి అతీతకాలం స్మరణ కొచ్చింది. ఎప్పుడో, ప్రాచీన మానవ సమాజం శాఖలుగా చీలిపోక ముందు, ఏక కుటుంబంగా ఉన్నప్పటి రోజుల జ్ఞాపకాలు. కాని, ఆ రోజులు యుగాలుగా గడిచిపొయ్యాయి. ఇప్పుడు ఎంతో దూరంగా, ఎడంగా, విదేశీయంగా... ఆయనకి ఆమెపట్ల మృదుభావం కలిగింది. నెమ్మదిగా మెట్లెక్కి ఆమెని సమీపించాడు. అంతదాకా వెనక్కి దాచుకున్న తన చేతుల్ని ఆమె ముందుకు చాపింది..రెండు ఎర్రని మందారపూలు. ఆయనకి ఏమనాలో తోచలేదు. చేయెత్తి ఆశీర్వచనమంత్రం చదివాడు. ఇదివరకెప్పుడూ ఇట్లా ఒక వ్యక్తితో ఆకాంక్షాపరమయిన మైత్రిని ఆయన ఎరగడు. ఆమె ఆయన పాదాలకు ప్రణామం చేసింది, ఆయన నేత్రాలు సజలాలయ్యాయి.

భవతి! త్వం వైదేశికీవ ప్రతిభాసి.

(నీది యీ దేశం కాదనుకొంటానమ్మా)

ఆమె నెమ్మదిగా కూడబలుక్కుంటూ జవాబిచ్చింది.

భవతు! ఇదం విశ్వం సర్వేషామపి ఏకనీడంఖలు.

(అయ్యా, మనందరిదీ ఒకే ప్రపంచమను కుంటాను)

అభ్యాసంవల్లా, ఆరాధనవల్లా ఆమె జర్మన్‌యాసలో సంస్కృతాన్ని స్ఫుటంగా పలికింది. అనాధమయిన యీాదు ఆత్మ, జాతుల అహంకారాల పొరల్ని తొల గించిమరీ మాటాడింది. ఆయన వాక్యానికి ముగ్ధుడయి పూర్వదిగంతం వైపు చూపు సారిస్తూ,

తథాపి, వయం విదేశీయాయేవఖలు.

(కాని, మనం పరస్పరం విదేశీయులం కదా) అన్నారు.

ఆమె చిరునవ్వు నవ్వింది, కాని ఆ నవ్వులో గాఢ మయిన వినమ్రత ఉంది. ఆర్య! నవయం విదేశీయాః, అస్మాకం హృదయేష్వేవ వైదేశికం కించిద్ అన్యదస్తి. తదేవ అహమపి నజానే.

(అయ్యా, విదేశీయులం మనం కాదు, విదేశీయ మైంది మనమధ్యనే మరొకటుంది, అదే నాకూ అర్థం కాదు).


ఆయన ఆ వాక్యాన్నే మననం చేస్తూ వచ్చేసాడు. ఆరోజు సమావేశంలో ఆయన తర్కాలంకారాల జోలికి పోలేదు. వ్యాకరణాన్ని మీమాంసతో ఎత్తుకోలేదు. యవ్వన కాలపు ఉధృతమయిన ఉత్సాహంతో వాదిస్తూన్న కుర్రాళ్ళనే శ్రద్ధగా వింటూ ఉండిపోయారు. సభలు ముగిసిపొయ్యాయి. సాయంకాలం ఆయన్ని వెతుక్కుంటూ ఇద్దరు యువకులూ, ఆ జర్మన్ యువతీ వచ్చారు. ఒకాయన ధీరేంద్ర ఉపాధ్యాయ, ప్రొఫెసర్. మరొకతను మిశ్రా, రిసెర్చిస్కాలర్. "నిన్నా, ఇవాళా మీగురించే చర్చమాకు. మిసెస్ జ్వెయిగ్ మీగురించి ఎంత గొప్పగా చెప్పారని. మీకు రాఘవన్‌గారు తెలుసా? అచ్చు ఆయనలాగే మాటాడేరు. మీకు మోడరన్ ఏజ్‌పట్ల కర్టెసీ ఉంది" అన్నాడతను. 'కర్టెసీ' అన్న పదానికి సంస్కృత పదం మిసెస్ జ్వెయిగ్ వెతుక్కొం టూంటే, ఆయన చిరునవ్వునవ్వి "నాకు ప్రపంచం గురించి ఏమీతెలియదు, నేను ఒంటరిని, ప్రపంచానికే నాపట్ల ఏదో కర్టెసీ మిగిలింది" అన్నాడు. "అదే, అదే, మోడరన్ థింకింగ్ అంటే" మిసెస్ జ్వెయిగ్ కళ్ళు మిలమిల్లాడాయి. ఆమె ఆటోగ్రాఫ్ కోసం తనడైరీ ముందుకు చాపింది. ఆయన ఆమె మంచి కలం తీసు కుని "పురుషోత్తమ చయనులు" అని సంస్కృతంలో సంతకం చేసి "ఇదే ఆధునికం అయితే, ఇది సార్వకాలికం అని కూడా అనాల్సి వుంటుంది" అన్నాడు.


ఆమెని ఆ మాటలు ఎంత లోతుగా కదిపాయో గాని, ఆమె ఆయన రెండు చేతుల్నీ తన అరచేతుల్తో మృదువుగా అందుకుని తన కళ్ళకి అద్దుకొంది. ఆ క్షణాన ఆయన్ని దగ్గరగా తీసుకొని నుదుటి మీద ముద్దుపెట్టుకోవాలని కూడా ఆమెకి అన్పించి ఉండ వచ్చు. తన చేతులకి ఆమె కంటితడి అంటడం ఆయన గుర్తించాడు. ఆ క్షణాన ఆయనకి తన చిన్నతనంలో కలిగిన తిరునాళ్ళ ఉల్లాసం, మనుషుల తొక్కిసలాటలు, కాకి ఎంగిళ్ళతో మిఠాయిలు తినడాలు గుర్తొచ్చాయి. బొమ్మల పెళ్ళిళ్ళు చేస్తున్న ఆడపిల్లల గుంపు కళ్ళ ముందు మెదిలింది. వాళ్ళ పోలికలేవో తన ఎదుట ఉన్న యీాదు వనితలో కూడా కన్పించి ఉండాలి.

2

వారణాసి నుండి వచ్చి రెండోరోజు. గంగా స్నానంతో తన మాలిన్యాలన్నీ పూర్తిగా తొలగి పోయాయనే చయనులు నమ్మాడు. కాని ఇదేమిటి? ఎన్నడూ లేని అలసత? ఎన్ని చలి రాత్రుళ్ళు, కొంకర్లు పోయే ఉదయాలు గడవలేదు, ఏనాడయినా తన నియ మాలకి భంగం కలిగిందా? సూర్యోదయానికల్లా, తను శుచిగా పట్టుబట్టల్తో అరుగుమీద కూచొని న్యాయ వైశేషికాలు పరామర్శిస్తుంటే ఊరు ఊరంతా ప్రణామం చేసేది. ఆయన ఉన్నందువల్లే వానలు పడుతున్నాయని, రోగాలూ, శత్రువులూ చెంతేగడం లేదని ఊరు నమ్మింది. ఆయన ఏ రోజూ వాళ్ళ కార్యకలాపాల్లో పాలు పంచుకోలేదు, వాళ్ళ మధ్య నడిచి తిరగలేదు. వాళ్ళ పెళ్ళిళ్ళకు గానీ, ఎవరి అంత్యక్రియలకుగానీ హాజరు కాలేదు. అయినా ఊరు ఆయన ఉనికిని ఎప్పుడూ గుర్తిస్తూనే ఉంది. తాము చెయ్యడానికి అవకాశం లేని దేదో ఆయన చేస్తున్నాడని, తాము అలా ఉండటానికి ఎంతగా తపించినా సాధ్యం కాని స్థితి ఏదో ఆయనకు చీలయ్యిం దనీ ప్రజలు నమ్మారు. పాపమయంగానూ, దైనందిన జీవిత ధూళితోనూ, రొదతోనూ గడిచిపో తున్న తమ మధ్య పద్మం లాంటి ఆయన జీవితం వాళ్ళకి ఒక దేవాలయంలాగా నిలబడింది. ఆయన తనకు తెలియ కుండానే వాళ్ళకు శాంతీ, ఓదార్పు అయ్యాడు. ఆయన్ను ఆ స్థితిలో ఉంచడానికే ఊరు అనునిత్యం ప్రయత్నాలు చేసింది.

కాని ఇదేమిటి? ఇవాళ ఈ వ్రతభంగం? ఆయన తన అలసత ఎవరికో కీడు కలిగిస్తుందన్నట్లే భయ పడ్డాడు; తన వ్రతాలు ఎవరి కోసమో చేస్తున్నవి అను కోకపోయినప్పటికీ. దృఢంగా ఉన్న తన జీవనకుడ్యం ఇవాళ బీట పడ్డట్టు మృత్యువు కమ్మినట్టూ ఆయనకి అన్పించింది. భయం ఎరగని మనసు భయానికి చోటి







చ్చింది. తను చచ్చిపోతున్నాడా? "చావు, అయ్యో, ఎంత ఘోరం" ఆయన మోకాళ్ళ మధ్య తలవాల్చుకుని కూచుండిపోయాడు.

అలా ఎంతసేపుండిపోయినవాడో, ఎవరో తట్టిలేపుతుంటే తలెత్తాడు. తమ్ముడి మనమలు చిన్నశాస్త్రి అపర్ణాను. లేత బుగ్గల, పొట్టిజడల అపర్ణ "ఏంటి తాతయ్యా, అలా ఉన్నావు" అంటూ గడ్డం పట్టుకుని అడుగుతూంటే ఆయనకి నవ్వు వచ్చింది. "అపర్ణా" అన్నాడు. ఆయనకి ఆ పిలుపు అమ్మవార్ని పిలిచినట్లే అన్పించింది. "ఉమా, పార్వతీ, కాశీ, హైమవతీ, శివా, త్రినయనీ..." ఆయన పెదవులు అప్రయత్నంగా కదిలాయి. "కాత్యాయనీ, భైరవీ" "ఏం లేదమ్మా—" "ఏయ్, పిల్లలూ, ఏమిటదీ, తాతయ్యగారు మడి, ఆయన్ని ముట్టుకోకండి..." రాజమ్మ కేకపెట్టుకుంటూ వచ్చింది. ఆమెని ఆయన విచిత్రంగా చూసాడు. చిన్నపిల్లప్పుడు ఎక్కణ్ణుంచో వస్తే తన యింట్లోనే వుండిపొమ్మంది. అప్పటినుంచీ ఇంటి పనుల్లో సాయంగా ఉండిపోయింది. బాల్యం, ఆమె యవ్వనం, పెళ్ళి— ఎన్ని గడిచిపోయాయి. చయమలకి ఇవేవీ అంటలేదు. ఇంత విరామం తర్వాత ఆయన ఇవాళ రాజమ్మలో చిన్ననాడు అనాథగా తన ఇంటికి వచ్చిన పిల్లని పోల్చుకోలేకపోయాడు. పరీక్షగా చూసాడు. కోల నేత్రాలు, నున్నని వెడల్పయిన నుదురు, చింతాకంత తిలకం బొట్టు... ఆమెనట్లా చూస్తో వుంటే ఆయనకి చెప్పలేని ఆతృత కలిగింది, ఆమె చేతుల్ని చూస్తూ ఉండిపోయాడు, మట్టి గాజులు ఒదులుగా జారిఉన్న ఆ చేతుల్ని, శ్రామికమయిన ఆ హస్తాల్ని... "పర్వాలేదులే అమ్మా, ఇవాళ మడిలేదు, అయినా అపర్ణ పార్వతీ దేవి..." అలా అంటుండగానే ఆయనకి సృష్టిలో ఉన్న స్త్రీలందరూ, తన మరదలు, రాజమ్మా, మిసెస్ జ్వేయిగ్ అందరూ పార్వతీ మూర్తులే అన్పించారు. స్త్రీలు— ఎంత దూరంగా, ఎంత కఠోరంగా ఉండిపోయాడు తాను వాళ్ళ నుంచి.

"అపర్ణా, నా వీపు మీద ఎక్కు, ఉప్పబుట్ట మోస్తాను" అన్నాడు ఆయన. ఆ తర్వాత కాళ్ళూ, చేతులూ నేలమీద ఆన్చి గుర్రం వేషం వేసాడు. చిన్నశాస్త్రి చెవుల్లో కితకితలు పెట్టాడు. మధ్యాహ్న భోజనానికి మరదలు కబురు చేసే వేళకి ఆయన పిల్లల్తో లక్కపిడతలు పెట్టుకుని ఉత్తుత్తి వంటలు చేస్తున్నాడు.

అన్నం తింటున్నపుడు ఆయనకి ఒకటి రెండుసార్లు పొలమారింది. ఏకాకి, తనని తలుచునే వాళ్ళెవరా అనుకున్నాడు. చిన్నతనంలోనే పెళ్ళి అయింది. కాపురానికి రాకుండానే భార్య చనిపోయింది. ఆయన మళ్ళీ



పెళ్ళి ప్రసక్తి పెట్టుకోలేదు. కఠినమయిన ఆచారాల్లో, ప్రాణాయామంలో ఆయన యవ్వనం మౌనంగా అణగిపోయింది. శరీరం పెట్టే చిన్నచిన్న ఇబ్బందులు ఆయన్ని కదిలించలేకపోయాయి. ప్రతిరోజూ ఆరు గంటల గాఢమయిన నిద్ర. ఎన్నడూ ఆయన్ని కలలు బాధించలేదు.

భోజనం తర్వాత ఆయన ఎప్పటిలా విశ్రాంతికి వెళ్ళిపోలేదు. పెరట్లో జామిచెట్టు నీడన సగం మెలకువగానూ, సగం అన్యమనస్కంగానూ ఉండిపోయాడు. ఏవేవో దృశ్యాలు కళ్ళముందు కదిలాయి. తన అరవయ్యేళ్ళ జీవితంలోనూ, మనసుకి పట్టినవీ, పట్టనవీ కూడా. అగ్నిహోత్రం లాంటి తండ్రి మరణించిన నాటి దృశ్యం, అవాళ ఆయన్ని ఎరిగిన దేశమంతా కన్నీరు పెట్టింది. శివరాత్రి నాడు ఉపవాసముండి అమ్మ చెప్పిన పురాణకథలు. పన్నులు కట్టలేదని రైతుల ఆస్తులు జప్తు చెయ్యడం. ఆనాడు తను ఇంటికి వస్తుంటే జప్తు చేస్తున్న తహశీలుదారూ, పోలీసులూ వేచి నిల్చున్నారు. అంతదాకా వాళ్ళని ప్రాధేయపడుతూన్న రైతులూ నమస్కారం చేసారు. తను వాళ్ళని చూడనయినా చూడకుండా తన దారిన తాను వచ్చేసాడు. ఆ రోజు అపరిచితంగా ఉన్న ఆ దృశ్యం ఈ రోజు ఎంతో పరిచితంగా ఉంది. అప్పుడు విన్పించని ఆడవాళ్ళ, పిల్లల రోదనలు ఇప్పుడు విన్పిస్తున్నాయి. తమ పక్క ఇంట్లో దొంగలు పడి ఇంట్లోవాళ్ళని దారుణంగా హత్య చేసినపుడు పంచనామా హడావుడి ఎంత జరిగింది. ఆ రోజు అందర్నీ ప్రశ్నించారు. సాక్ష్యాలు తీసుకున్నారు. తనని మాత్రం ఒక్కరూ సమీపించలేదు. కర్రావు జబ్బు చేసి చచ్చిపోయినప్పుడు మరదలు కన్నీళ్ళు పెట్టుకుంది. కర్రావు బేల మొహం గుర్తొచ్చి ఆయనకి గుండె పట్టేసినట్టయ్యింది. చచ్చిపోయిన కర్రావుని మళ్ళీ చూడాలనిపించింది. "ఒరే సీతాలూ, ఆ కర్రదాన్ని ఇటువైపు కట్టెయ్యి, ఇదిగో ఉలవలు ఉడికిస్తున్నాను." అంటూ మరదలు పురమాయిస్తున్నట్టు విన్పించింది.

సంధ్య నీడలు పొడుగ్గా సాగుతున్నాయి. ఇళ్ళకు వస్తున్న ఆవులమందలు రేపుతోన్న దుమ్ము. ఆవుని పశువనడం ఎంత పొరపాటు. అంతకన్నా సాధువు వుంటుందా అనుకొన్నాడాయన. పశుత్వానికీ, సాధుత్వానికీ చెందిన ఆలోచనల్లో— వాటి సరిహద్దులేవో ఆయన నిర్ణయించలేకపోయాడు. రేగిన గోధూళిలోంచి ప్రతిదీ దిగంతం నిర్లిప్తంగా ప్రతిఫలించి చీకట్లకి చోటిచ్చింది.

వీధరుగు మీద రామచంద్రశాస్త్రి పంచాయితీలో ఉన్నాడు. ఎవరో ఆఫీసరుకి మర్యాదలు జరుగుతున్నాయి. వయసులు గోడవారగా నిల్చొని వాళ్ళ సంభాషణ అర్థం చేసుకోవాలని ప్రయత్నించాడు. ఏమీ అర్థం కాలేదు. ఎవరో ఆఫీసరుతో అంటున్నారు. "వీరి అన్నగారు మహా పండితులు, పరమ సాధువు, జితేంద్రియులు"— అతను "వారి దర్శనానికి వీలవుతుందా" అని కాబోలు అన్నాడు. "ఇవాళ ఆయనకి నలతగా ఉంది, రేపు కలుద్దురు గాని" జవాబిచ్చాడు శాస్త్రి.

రాత్రి భోజనం వెయ్యాలనిపించలేదు. ఉభయ సంధ్యలూ సరిగా అర్చితం కాకుండానే గడిచి పొయ్యాయి. 'కాలం పురుషోత్తము వయసులు కోసం ఆగదు' అనుకొన్నాడు. మళ్ళీ చావు. అజామిళాదుల కథలు గుర్తొచ్చాయి. "అమ్మా ఏమిటది, అమ్మా ఏమిటది" అనుకొన్నాడు. మిసెస్ జ్వెయిగ్, ఇంకా చేతుల్ని ఆ కోమల స్పర్శ. ఇంకా చేతుల్ని ఆ సజల నేత్ర స్పర్శ. ఇంకా చేతుల్ని ఆ దూర మైత్రీ స్పర్శ... ఆయన చేతులు ఒణికాయి. ఒణుకుతున్న చేతుల్ని జోడించాడు. కాని నమస్కారాన్ని ఎవరికీ ఉద్దేశించకుండా అట్లా పెదాలకాన్చి ముద్దుపెట్టుకున్నాడు. ఆ పైన "అయ్యో" అంటూ రెండు చేతుల్లో మొహాన్ని కప్పుకున్నాడు. స్త్రీ, పురుష సూక్తాల నుండి సగంసగంగా పదాలూ గుర్తొచ్చి దొర్లిపోయాయి.

గదిలోకి పోయి నిద్రకి ఉపక్రమించాడు. నిద్ర రాలేదు. అలంకార శాస్త్రాలు తిరగెయ్యాలనుకొన్నాడు. కాని లేవలేక పోయాడు. ఒక్క అంగవస్త్రం తప్ప తక్కినవన్నీ తీసేసాడు. ఒట్టి నేలమీద వెల్లకిలా పడుకున్నాడు. 'ప్రాయోపవేశం' అనుకున్నాడు. చచ్చిపోవడం అంటే ఏమిటి అని ఆలోచించబోయాడు. తను చచ్చిపోతే కలిగే మార్పు ఏమిటి? అది తనకెలా తెలుస్తుంది? అశాంతిగా అటూ ఇటూ దొర్లాడు. లేచి గూట్లోంచి గీత తీసాడు. కాని తెరవకుండానే ధారణలోంచి శ్లోకాలు స్ఫురిస్తున్నాయి. వ్యాఖ్యానం చదవాలని చూసాడు. విసుగ్గా అన్పించింది. పక్కగదిలో శాస్త్రి కొడుకు పొలం పనుల నుంచి వచ్చిన హడావుడి. లేచి కిటికీ పక్క చేరాడు.

సాంద్రమయిన చీకటి. ఇళ్ళలో దీపాలు. ఒక్కటొక్కటే కాంతి మందగిస్తున్నాయి. రోడ్లమీద జనసంచారం పలచ బడుతోంది. ఆయనకి రాత్రి కొత్తగా, గంభీరంగా ఉంది. అగ్నిలాగా పవిత్రంగా, అనుక్షణ జ్వలితంగా తోచింది. పగలు అంటేనే క్లేశమనీ, కల్మషమనీ, రాత్రి విశుద్ధ జల కలశమనీ అన్పించింది. లేచి బయటకు వచ్చాడు. ఆకాశంలో సప్తర్షి మండలం పైకి వచ్చింది. వశిష్టుణ్ణి అంటిపెట్టుకుని అరుంధతి పలకరించింది. ధ్రువుడు నిశ్చలంగా ఉన్నాడు. ఎవరో విద్యాధర రాకుమారుడు పార్థిక శ్రవణాలకి అంద? మధుర రాగాన్నేదో ఆలపించుకుంటూ ఆకాశవీధిలో ఉన్మత్తుడయి సంచరిస్తున్నాడు. తాను భూమీ మీద విద్యాధరుడు కావడం కన్నా ఆకాశంలో విద్యాధరుడు అయి ఉండాల్సింది అనిపించింది.

ఇంట్లో కోలాహలం ముగిసిపోయింది. నిద్ర అందర్నీ పూర్తిగా ఒళ్ళోకి లాక్కుంది. ఆయన అలా గదులు మధ్య పచార్లు చేస్తూండిపోయాడు. మందగించిన దీపపు వెలుతుర్లో ఆయన నీడ గోడమీద ఏదో ప్రేతంలా కదిలింది. తన నీడను చూసి తానే కలవరపడ్డాడు. తనని చూసి తనే భయపడ్డాడు. "అయ్యో, నేను నా ప్రేతాన్ని, జితేంద్రియుణ్ణి, పండితుణ్ణి, మృతుణ్ణి.." ఆయనకి బిగ్గరగా ఏడవాలనిపించింది. గొంతుక పట్టి దాహం వేసింది. మంచి నీళ్ళ కోసం వంటగది వైపు నడిచాడు. గదిలోకి వెళ్ళబోతూ ఆగిపొయ్యాడు.

## ఆర్తిగీతం

నేను చూశాను నిజంగా దక్షిణాది ఎక్స్‌ప్రెస్
మంచిర్యాల దగ్గర ఘోర ప్రమాదం పాలైనపుడు
ఆ ప్రయాణీకుల ఆర్తరావం ఆ భయంకర నిశీథిలో
దీనాతిదీనంగా ప్రతిధ్వనించిన భయంకర క్షణాల్ని
నేను చూశాను నిజంగా నాతో ప్రయాణిస్తున్న
నిండు చూలాలి గర్భం ఆ ప్రమాదంలో విచ్ఛిన్నమై
ఆమె రక్త మాంసాలు ఆ దీనాలాపనలో కలిసిపోయిన
బీభత్సకర హృదయవిదారక దృశ్యాన్ని
నేను చూశాను నిజంగా అంతవరకు అందమైన
భవిష్యత్ గురించి కలలుగంటూ కమ్మని
అనుభూతులు తెర్చి
అపుడే నిదురించిన ఆ పాలబుగ్గల ఇంజనీరింగ్ విద్యార్థి
గుండెలు పిండేట్లు దయనీయంగా మృత్యువు కోరల్లో
పడి ఆక్రోశిస్తున్న అసహాయపు ఆవేదనల అంతిమ
గీతాన్ని
నేను చూశాను నిజంగా పుట్టింటికి వెళ్తున్న
ఒకానొక సుకుమార కుసుమకోమలి వేసిన
భయవిహ్వలమైన కేకల్ని
పాదాల పసుపు పారాణి ఆరకుండానే నుదుట కుంకుమ
చెదిరి
భర్త తన పెట్టుపిడుపే నిశ్చల నిర్జీవ శవంగా పడివుండగా
ఆమె ఘొల్లున రోదిస్తున్న కనికర దృశ్యాన్ని
నేను చూశాను నిజంగా, నిజంగా, నిజంగా
నాతోటి ప్రయాణీకులు మృతిచెంది
స్పృహ తప్పి అంగవికలురై అసహాయంగా పడిపోగా
వారి ధనాన్ని, నగల్ని దోచుకుంటున్న రాక్షస రక్షక భటుల్ని
వారి వారి పైశాచిక చేష్టల్ని, క్రూర మృగపు పైశాచికాల్ని
క్రూరమైన పనులనూ, కఠోరమైన దుర్భర చేష్టల్ని
చూశాను
ఇంక నన్ను ప్రశ్నించకండి. టి.వి., రేడియో,
విలేఖరులారా!
అసత్యపు, అసంగతపు వార్తా ప్రచారకుల్లారా!
పనికిరాని ప్రభుత్వపు బాకా కాకాల కాహళులారా!
అడక్కండి! అడక్కండి! ఆ భయంకర అనుభవాల్ని
మీరు పదే పదే
నా ఆర్తి ఏ రాజకీయ నాయకుని గుండెల్ని తాకగలదు
నా ఆవేదన ఏ అవినీతి కర్తను కదిలించగలదు?
ఎవరికి నివేదించను? నా తీవ్ర మనోవేదనను?
ఏమని వినిపించను? నా కళ్ళు చూసిన
నగ్న సత్యాలను...
ఏ దైవానికి నిరూపించను నా ప్రత్యక్ష
అనుభవాలను...

("తిలక్"కు క్షమాపణంతో)

—అక్కినపల్లి రాధాప్రసాదరావు

# కైపు

(ఇటీవల అమెరికాలో ''సీసా నిషా''తో వొక యువకుడు పూలకొట్టు ముందర గల్లంతు చేస్తుంటే పోలీసులు పట్టుకుపోయారు.

''అదే ఘటన మన వూళ్ళో ఘటిస్తే!!?''... అప్పుడాబ్బాయి మనః(ప్రవృత్తి నూహించుకుని, వాషింగ్‌టన్‌లో నేనీ ''పాట'' రాశాను)



మల్లెపూల నమ్ముతున్న
పల్లెటూరి పిల్ల
నన్ను
మాటల మాటల్లోనే
మైమరిపించింది
దాని
ఆటల, పాటల గురించి
అసలు చెప్ప
తరంగాదు

కల్లుముంత కైపే
దాని
కళ్ళల్లో కనిపిస్తే
వల్లకాదు బాబు
నాకు
వొళ్ళు జలదరిస్తున్నది

పిల్ల కాస్త నవ్విందో,
మల్లెపూలలాంటి
దాని
పళ్ళవరస తొంగిమాచి
జిల్లుగ నా వొళ్ళంతా
చల్లుతుంది (పేమ జల్లు

కడియాలను తొడిగి
పిల్ల
'ఘల్లు' 'ఘల్లు'మని చేసే
కాళ్ళ రవళి వింటుంటే
'గల' 'గల' నా గుండెల్లో
గంట కొట్టినట్టున్నది.

వాలుపైటలో
దాగిన
వక్షోజాలను చూడను.
చూశానో!
పళ్ళు పులిసి
కళ్ళు తేలిపోయి
నాకు కాళ్ళుజారిపోవా మరి!!

'పూలు' 'పూలు' 'పూలం'టూ
మాలల 'ఘుమ' 'ఘుమ'తో
ఆ
మల్లెపూల నమ్ముతున్న
పిల్ల సాగిపోతుంటే
పిల్లగాలి పలికించెను
చల్లగ
పిల్లన(గోవిని!

—ఏల్చూరి విజయరాఘవరావు

గుమ్మం వారన చెంగు పరుచుకుని ని(దపోతూ రాజమ్మ. నేత చీరె మోకాళ్ళదాకా పైకి జరిగివుంది. జుత్తు పాయలు పాయలుగా ఒదులు ఒదులుగా మొహం మీదా, బుజాల మీదా వాలి వుంది. ఊపిరి తీస్తున్నపుడల్లా వక్ష(ప్రదేశం లయబద్ధంగా కదుల్తోంది. పల్చని వెలుతుర్లో కొన్ని క్షణాలపాటు ఆమెని ఆయన అలా చూస్తుండిపోయాడు. గంగా తీరం, ధీరేం(ద ఉపాధ్యాయ, మి(శాల ఉత్సాహపూరితమయిన వరాలు, రాఘవన్ రాసిన వ్యాసాలు, అగ్ని ముందు సాగిన మం(త గానాలు... ఎన్నో యుగాలు ఆయనలో (ప్రవాహోల్లా పరవళ్ళు తొక్కాయి. జన జీవన పరంపరావేశం ఆయన రక్తంలో కదలాడింది. ఆ నే(త్రాల్ని, ముక్కుపుడక చుట్టూ పట్టిన చిరుచెమటని ఆయన కొస వేళ్ళతో తాకాడు. ఒక చేత్తో జుత్తు పాయల్ని సవరించాడు. ఒక్క క్షణం ఆగి ఆ రెండు చేతుల్ని తన చేతుల్లోకి తీసుకున్నాడు. రెండు మందారాల్లాంటి ఆ చేతుల్నట్లా తన కళ్ళకి అద్దుకున్నాడు, ఆ పైని మృదువుగా పెదాలకి ఆన్చినంతలో—

రాజమ్మ ఉలిక్కిపడిలేచింది. ఆమెకి వెంటనే ఏమీ తెలియలేదు. నెమ్మదిగా ఎదుటి మనిషిని పోల్చుకుని జరిగిందేమిటో గుర్తు పట్టేసరికి ఆమె (ప్రాన్పడి పోయింది. తలవాల్చుకుంది. హఠాత్తుగా స్పృహలోకి వచ్చినట్టుగా చయనులు కంపించాడు. ఆయనకి మృత్యువు మీదకి ఒరిగినట్టు అన్పించింది. నేలలోకి కూరుకుపోతే బాగుణ్ణనిపించింది. ''అయ్యో, ఎంత ఘోరం జరిగింది'' ఆయన శాపం చుట్టుకొన్నట్టు దాన్ని తెంచుకోలేనట్టు అనుకొన్నాడు. ఒళ్ళు కొయ్యబారిపోయింది. అట్లా మోకాళ్ళమీదనే వుండి నిబ్బరంగా ఉండే (ప్రయత్నాలు చేసాడు. ''కాసిని మంచినీళ్ళు ఇవ్వు రాజమ్మా'' అన్నాడు. ఆమె లేచి తనని సర్దుకొని ఒంటగది తలుపు తీసి కుండలోంచి నీళ్ళు ముంచి తీసుకువచ్చింది.

అట్లా నిశ్శబ్దంగా అందిస్తుండగా, ఆమె చేతులు ఒణికాయి. ఆమె లోటా వదిలేసి ''అయ్యో తం(డీ, పంతులుగారు, నేను పాపిష్టిదాన్ని మన్నించండి'' అంటూ చేతుల్లో మొహం దాచుకుని ఏడుపు మొదలు పెట్టింది. గోడవారగా వాలిపోయి ఉబికివస్తున్న ఏడుపుని ఆపుకుంటూ అట్లా ఆమె కదిలిపోతుంటే — చయనులుకి ఏదో విచి(త్రమయిన వివశత్వం కలిగింది. ''తం(డీ నన్ను మన్నించు'' అనుకొన్నాడు. ''అంబా, శాంభవీ'' అనుకొన్నాడు. లోకపు ధూళి అంటని పవి(త్రురాలి చరణాలేవో ఆయన కళ్ళముందు మెదిలాయి. ఆయనకి ఇప్పుడు చావు గురించిన ఆలోచన అ దృశ్యమయింది. రాజమ్మకి, ఎందుకో గుక్కపట్టే పసిపిల్లలాంటి రాజమ్మని చూస్తుంటే ఆయన బతకడం గురించీ మనుష్య సమాజం గురించీ ఆలోచించకుండా ఉండలేకపోయాడు. తన పాదాలకు (ప్రణామం చేసిన మిసెస్ జ్వెయిగ్ గుర్తొచ్చింది. ఆయన మోకాళ్ళ మీద ముందుకువంగి రాజమ్మ పాదాల మీద చేతులు ఆన్చి ''అమ్మా, అమ్మా'' అంటూ మూలిగాడు. ఆ పైని లేచి నిలుచుని మృదువుగా ఆమె జుత్తు పాయల్ని చేతుల్తో సవరించి ''తల్లీ, తల్లీ, వూరుకో, వూరుకో'' అంటూ గొణుక్కున్నాడు. ఒక్క క్షణం నిర్వికారంగా చూస్తూ వుండిపోయి, ఆ పైని నిశ్శబ్దంగా బయటకి వెళ్ళిపోయాడు.

3.

పురుషోత్తమ చయనులు (భ్రష్టుడై ఇల్లువదలి దేశాలు పట్టిపోయాడని ఊరంతా చాలాకాలం చెప్పుకొంది. దేవాలయం లాంటి ఒక జీవితం కూలిపోయిందనీ, ఏమి అరిష్టాలు సంభవిస్తాయోననీ రహస్యంగానూ, బహిరంగంగానూ అంతా భయపడ్డారు. కాని ఏమీ జరగలేదు. కొద్దిరోజుల్లోనే అంతా ఆ విషయాన్ని మర్చిపోయారు.

చయనులు చాలాకాలం అలా దిమ్మరిగానే దేశాలు పట్టి తిరిగాడు. చివరిరోజుల్లో కాందిశీక శిబిరాల్లో తిరుగుతూ పగలు వైద్యం చేసుకుంటూ, రా(త్రిళ్ళు పాటలు చెప్పుకుంటూ గడిపాడు. ఆయన చనిపోయిన రోజునే ఆ (ప్రాంతంలో పెద్ద అల్లర్లు జరిగాయి. దొమ్మీలో మరణించిన వాళ్ళతో బాటు ఆయన శవాన్ని కూడా ఆర్మీవాళ్ళే దహనం చేసేసారు.

